క్లుప్తంగా

అభివృద్ధే లక్ష్యం
మున్సిపల్ చైర్‌పర్సన్ రోజారాణి



పనులు పరిశీలిస్తున్న రోజారాణి

జిన్నారం(పటాన్‌చెరు): అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ రోజారాణి అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని బతుకమ్మఘాట్‌ను గురువారం రోజారాణి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళలకు ఇబ్బందులు లేకండా బతుకమ్మ ఘాట్‌లను అన్ని హంగులతో నిర్మిస్తున్నామన్నారు. తెలంగాణ పండుగలను ఘనంగా జరుపుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రాజేంద్రకుమార్, కౌన్సిలర్ సాయికిరణ్‌రెడ్డి మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
సీడీపీఓ రేణుక



హత్నూర అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీడీపీఓ రేణుక

హత్నూర (సంగారెడ్డి): అంగన్‌వాడీ కేంద్రాలలో లోప పోషణ పిల్లలపై శ్రద్ధ వహించని టీచర్లపై చర్య తీసుకుంటామని జోగిపేట ప్రాజెక్టు సీడీపీఓ రేణుక హెచ్చరించారు. గురువారం హత్నూర మొదటి సెంటర్ తోపాటు ఐటీఐ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా సీడీపీఓ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోప పోషణలో శ్రద్ధ వహించని టీచర్లపై చర్య తీసుకుంటామన్నారు. పిల్లల ఎదుగుదలకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. వయస్సుకు తగ్గ బరువు లేని పిల్లలను తప్పకుండా పోషక ఆహారాన్ని ఇవ్వాలన్నారు.

కొనసాగుతున్న ఉర్సు
న్యాల్‌కల్(జహీరాబాద్): న్యాల్‌కల్‌లో ఉర్సు కొనసాగుతుంది. గురువారం దర్గా వద్ద ప్రజలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రాత్రి నిర్వహించిన ఖవాలి అందరినీ ఆకట్టుకుంది. ఉత్సవాలకు దర్గా పరిసర ప్రాంతాల నుంచే కాకుండా కర్ణాటక నుంచి కూడా ప్రజలు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు. ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు.

ఫ్లెక్సీకి పాలాభిషేకం
నారాయణఖేడ్: ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమంతోపాటు అభివృద్ధికి కృషిచేస్తోందని అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ నిదర్శనమని బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు కొనియాడారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో గురువారం బాణసంచా కాల్చారు. సీఎం కేసీఆర్, ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. జెడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్‌నాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనా నజీబ్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా దాసనవమి ఉత్సవాలు
కంగ్టి(నారాయణఖేడ్): కంగ్టిలో దాస నవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం నాల్గో రోజు దాసబోధ పఠనం, జుక్కల్ సంస్థానాధీశులు గోపాల్ గోవింద్ మహారాజ్ రాందాసీ వారి సంకీర్తన, భజన, హారతి నిర్వహించారు. నిత్యం మహాప్రసాద కార్యక్రమం కొనసాగుతుంది. ఈ నెల 16వరకు దాసనవమి కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

సిద్ధివినాయక ఆలయంలో భక్తుల సందడి



కల్యాణోత్సవం నిర్వహిస్తున్న పండితులు

న్యాల్‌కల్(జహీరాబాద్): రేజింతల్‌లో శ్రీసిద్ధివినాయక ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. గురువారం సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. సంకష్టహర చతుర్థిన స్వామి వారిని దర్శించుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. బుధవారం అర్ధరాత్రి నుంచే ఆలయానికి భక్తుల రాక ప్రారంభమైంది. జిల్లాలోని నలుమూలల నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్రాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో హోమం, స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహించారు. బాల్కి ఎమ్మెల్యే మాజీ మంత్రి ఈశ్వర్ ఖండ్రే, కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి సతిమణి శ్రీమతి కల్పన, కూతురు మమత స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.

వేలాడుతున్న మృత్యుపాశాలు

- ఇబ్బందుల్లో రైతులు
- పట్టించుకోని ఉన్నతాధికారులు



సిద్ధాపూర్ రహదారి పక్కన పొలం మధ్యలో ఒరిగిన స్తంభం

ఝరాసంగం(జహీరాబాద్): పంటలు సాగు చేసుకుంటున్న రైతులకు కరెంటు తప్పనిసరి. వ్యవసాయంలో భాగంగా బోరుబావుల వద్ద పొలాలకు నీరు వదలాలంటే కరెంటు తప్పనిసరి. ఈ క్రమంలో అక్కడక్కడ విద్యుత్ సరఫరా చేసే స్తంభాలు ఒరిగిపోయాయి. దీంతో రైతులు ఆ దారిగుండా వెళ్ళాలంటే భయాందోళన చెందుతున్నారు. పశువుల కాపరులు కూడా వేలాడుతున్న తీగలగుండా వెళ్ళాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పోవాల్సి వస్తుంది. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఝరాసంగంతో పాటు వివిధ గ్రామాల్లో తీగలు సరిగ్గా లేవు. రైతులకు ప్రాణాంతకంగా మారినా ఈ తీగలను సరిచేయడంలో నిర్లక్ష్యంగా వహిస్తున్నారని వారు చెబుతున్నారు.
విద్యుత్ అధికారులకు బిల్లుల వసూళ్ళపై ఉన్న శ్రద్ధ సమస్యలను పరిష్కరించడంలో లేదని రైతులు విమర్శిస్తున్నారు. వంగిన స్తంభాల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో రైతులు కర్రలు నాటి తీగలను సరి చేసుకుంటున్నారు. కక్కర్‌వాడలో స్తంభాలకు రెండు లైన్లు ఏర్పాటు చేశారు. ఒక లైను వైర్లు వేలాడటంతో తాత్కాలికంగా కర్రలను ఏర్పాటు చేసుకొని సరిచేసుకుంటున్నారు. సిద్ధాపూర్ రహదారి పక్కన విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో బోరు బావుల వరకు కర్రలను ఏర్పాటు చేసుకున్నారు. వంగిన విద్యుత్తు స్తంభాలను నేటికి సరి చేయకపోవడం బాధాకరమని చెబుతున్నారు. రాత్రి వేళలో పంట పొలాలకు వెళ్ళాలంటే ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంటల సాగు సమయంలో వంగిన స్తంభాలతో ఇబ్బందులు తప్పటం లేదని రైతులు వాపోతున్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని పలు మార్లు అధికారుల దృష్టికి వెళ్లినా సమస్య పరిష్కారానికి నోచుకోలేదని రైతులు పేర్కొన్నారు.

తీగలు సరి చేయాలి
బర్దీపూర్‌లోని పంటపొలాల్లో విద్యుత్తు తీగలు వేళాడుతున్నాయి. దీంతో రైతులు పలు రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంలో అధికారులు చర్యలు తీసుకుని తీగలు సరి చేయాలని కోరుతున్నారు.

నర్సింలు, రైతు, బర్దీపూర్

కర్రలతో సరి చేసుకున్నాం



కక్కర్‌వాడలోని మా పొలంలో విద్యుత్తు తీగలు వేళాడటంతో కర్రలను ఏర్పాటు చేసుకుని సరి చేసుకున్నాం. పొలంలో పనులు చేసుకునే సమయంలో భయంగా ఉంటుంది.

గోపాల్‌రెడ్డి, రైతు, కక్కర్‌వాడ

సమస్యను పరిష్కరిస్తాం
వర్షాకాలంలో వీచిన బలమైన గాలులకు స్తంభాలు వంగిపోయాయి. దీంతో తీగలు వేలాడి ఉండొచ్చు. తక్షణమే సమస్యను గుర్తించి పరిష్కరిస్తాం.

సత్యనారాయణ,డీఈఈ, జహీరాబాద్

ఉపాధిహామీ పనుల పరిశీలన



వివరాలు తెలుసుకుంటున్న జెడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్‌నాయక్

నారాయణఖేడ్: పోతన్‌పల్లి(ఆర్) గ్రామ శివారులో జరుగుతున్న ఉపాధిహామీ పనులను గురువారం ఖేడ్ జెడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్‌నాయక్ పరిశీలించారు. కూలీలకు కల్పిస్తున్న సదుపాయాలకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. వేసవి సమీపిస్తున్నందున తాగునీరు అందుబాటులో ఉంచాలని ఫీల్డ్‌అసిస్టెంట్ సిద్దుకు సూచించారు. కూలీల హాజరు రిజిస్టర్‌ను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రవీందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక అలంకరణ



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

సంగారెడ్డి టౌన్: శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయ తృతీయ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి 54 చీరలతో ప్రత్యేక అలంకరణ చేశారు. రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. డాక్టర్ శంకర్ నారాయణ రచించిన వాసవి కన్యకాపరమేశ్వరి శతకం పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకుడు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి వైదిక పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు ఆమేటి పాండయ్య, అధ్యక్షుడు తోపాజి అనంతకృష్ణ, ప్రధాన కార్యదర్శి రాజు, కోశాధికారి మల్లేశం, ఉపాధ్యక్షుడు రాధా కిషన్, కార్యనిర్వాహక కార్యదర్శి విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

సంగమేశ్వర ఆలయ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే



పూజలో ఎమ్మెల్యే క్రాంతికిరణ్

మునిపల్లి(అందోల్): గొర్రెగట్టులో నూతనంగా నిర్మించిన సంగమేశ్వర దేవాలయ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ హాజరయ్యారు. గురువారం బీఆర్‌ఎస్ నాయకులు, పీఠాధిపతులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌ను శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పి.మీనాక్షి సాయికుమార్, చంద్రయ్య, సాయికుమార్, పరశురాంగౌడ్, శశికుమార్, రాజశేఖర్, రమేష్, సంగమేశ్వర్, చంద్రన్న, వీరన్న, ఆలయ కమిటీ సభ్యులు నగేష్, మోహన్, సురేష్, నవీన్ పాల్గొన్నారు.

బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండాలి
జోగిపేట(అందోల్): బీజేపీ సిద్ధాంతాలకు నాయకులు, కార్యకర్తలు కట్టుబడి పనిచేయాలని అందోలు అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ ఉదయ్ బాబూమోహన్ హెచ్చరించారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొందరు స్వార్థ పూరిత రాజకీయాలు చేస్తున్నారని, పార్టీ కోసం కాకుండా వ్యక్తుల కోసం పనిచేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదన్నారు. పార్టీ అభ్యున్నతి కోసం పాటుపడేవారి పక్షాన ఉంటుందని, వారికే సముచిత గౌరవం దక్కుతుందన్నారు. జగన్నాథం, కొత్త శ్రీనివాస్, సుమన్, చంద్రశేఖర్, అల్లాదుర్గం అధ్యక్షుడు ఆనంద్ శర్మ, పట్టణ అధ్యక్షుడు సయ్య సాయి, గోవర్ధన్ పాల్గొన్నారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి
జిన్నారం(పటాన్‌చెరు): యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని బీఆర్‌ఎస్ కార్మిక విభాగం జిల్లా మాజీ అధ్యక్షుడు వరప్రసాద్‌రెడ్డి సూచించారు. బొల్లారంలోని లక్ష్మీనగర్‌లో యువకులకు ఆయన వాలీబాల్ కిట్లను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు క్రీడలపై ఆసక్తి పెంచుకొని రాణించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు ప్రవీణ్‌రెడ్డి, రవితేజ, రాజారాం, మహేశ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

పౌష్టిక ఆహారాన్ని అందించాలి



మాట్లాడుతున్న హనుమంతరావు

పటాన్‌చెరు టౌన్: విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి హనుమంతరావు అన్నారు. మంగళవారం పటాన్‌చెరు ఇస్నాపూర్‌లోని సాంఘీక గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని, తాగే నీరు, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవం
కల్హేర్(నారాయణఖేడ్): పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు మోహన్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియెట్ అధ్యక్షుడు మన్మథకిశోర్, శ్రీనివాస్‌రెడ్డి, సంజీవ్ కుమార్, శైలజ కులకర్ణి పాల్గొన్నారు.
కొండాపూర్(సంగారెడ్డి): పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గుండు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి మదన్‌గోపాల్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మండల రూరల్ శాఖ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ప్రధానకార్యదర్శి శ్రీనివాస్, అర్బన్ శాఖ అధ్యక్షుడు వెంకట కృష్ణ, ప్రధాన కార్యదర్శి విజయ భాస్కర్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **మత్స్య సహకార సంఘం ఎన్నిక**
జిన్నారం(పటాన్‌చెరు): మంగంపేటలో మత్స్య సహకార సంఘం ఎన్నిక గురువారం జరిగింది. ఎన్నికల అధికారి ఆంజనేయులు, సర్పంచ్ ప్రశాంతి, ఉపసర్పంచ్ నాగరాజులు పర్యవేక్షించారు. గ్రామానికి చెందిన కట్ల రాజును ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఉపాధ్యక్షుడుగా నరేశ్, ప్రధాన కార్యదర్శిగా రతన్‌లను ఎన్నుకున్నారు. ఎన్నికైన రాజును సర్పంచ్, ఉపసర్పంచ్, మత్స్య సహకార సంఘం నాయకులు సన్మానించారు.

◆ **విద్యార్థులకు నిత్యం అల్పాహారం**
కంగ్టి(నారాయణఖేడ్): ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చాప్టా(కే) ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంబాజీ నిత్యం పాఠశాలలో స్వంత ఖర్చులతో అల్పాహారం ఇస్తున్నట్లు ఎంఈఓ శంకర్ తెలిపారు. గురువారం సర్పంచ్ సవిత బసప్ప ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. పాఠశాలలో 69 మంది విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయుని ఔదార్యానికి ఎంఈఓ, ఉపాధ్యాయులు, నాయకులు అభినందించారు.

◆ **కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం**
జహీరాబాద్: కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింహులు అన్నారు. గురువారం జహీరాబాద్ పట్టణంలోని మాణిక్ ప్రభు వీధిలో హాత్‌సే హాత్ జోడో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్‌కు అండగా ఉండాలని కోరారు. టీఆర్‌ఎస్, బీఆర్‌ఎస్‌లు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయ్యాయని విమర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు భీమయ్య, మాజీ కౌన్సిలర్లు కె.సుజాత, శేఖర్, నాయకులు జాఫర్, నయీమ్, నస్రుల్లాఖాన్, బబ్లు నరేశ్, వీరేశం, నగేశ్ పాల్గొన్నారు.

◆ **అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం**
కొండాపూర్(సంగారెడ్డి): అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు ఇవ్వాలని గురువారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ బయలుదేరిన సీఐటీయూ, ప్రజా సంఘాల నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి సాయిలు ఒక ప్రకటనలో తెలిపారు.

◆ **మృతుని కుటుంబానికి సాయం**
జిన్నారం(పటాన్‌చెరు): దోమడుగు గ్రామానికి చెందిన వడ్ల వీరస్వామి గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి స్పందించి రూ.10వేల ఆర్థిక సాయం చేశారు. సర్పంచ్ రాజశేఖర్, మురళి మృతుడి కుటుంబానికి అందజేశారు.

◆ **అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు**
కొండాపూర్(సంగారెడ్డి): డబుల్ బెడ్రూం, ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని ప్రశ్నిస్తే అరెస్టు చేస్తారా అని, అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని సీఐటీయూ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి యాదగిరి అన్నారు. సమస్యల పరిష్కారం కోసం హైదరాబాదు వెళ్తున్న ప్రజా సంఘాల కార్యకర్తలను గురువారం పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ సంగారెడ్డిలో నిరుపేదలకు ఇల్లు రాలేదని, అధికార పార్టీ నాయకులకు మాత్రమే డబుల్ బెడ్రూం వచ్చాయని ఆరోపించారు. పేదలకు డబుల్ బెడ్రూం, ఇండ్ల స్థలాలు వచ్చేంతవరకూ పోరాటం నిర్వహిస్తామన్నారు.
నారాయణఖేడ్: అర్హులైన పేదలందరికీ ఇళ్ళస్థలాలు, ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల చొప్పున ఇవ్వాలనే డిమాండ్‌తో ప్రజాసంఘాల నాయకులు గురువారం చలో హైదరబాద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఖేడ్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో చిరంజీవి, శంకర్, విఠల్ తదితరులు ఉన్నారు.

◆ **ఘనంగా ఆంజనేయస్వామి విగ్రహప్రతిష్ఠ**
కంది(సంగారెడ్డి): మామిడిపల్లిలో గురువారం శ్రీ ఆంజనేయస్వామి దేవతా స్థిర ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నంమాణిక్యం ప్రత్యేకపూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, ప్రేమానందం బీఆర్‌ఎస్ నాయకులు ప్రేమానందం, ఆలయకమిటీ నిర్వాహకులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

◆ **అధిక రుసుం వసూలు చేస్తే సీజ్ చేస్తాం**
నారాయణఖేడ్: అధిక రుసుం వసూలు చేస్తే మీసేవా కేంద్రాన్ని సీజ్ చేస్తామని జిల్లా మేనేజర్ ప్రదీప్ హెచ్చరించారు. గురువారం మీసేవ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మీసేవ ఆపరేటర్లతో సమావేశమయ్యారు. ధరణికి సంబంధించి ప్రభుత్వం నిర్ణయించిన ధరలే తీసుకోవాలని సూచించారు. అధిక రుసుం తీసుకుంటున్నట్లు తమకు సమాచారం అందిందని, అలంటి వారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

◆ **లియోక్లబ్‌పై అవగాహన**
నారాయణఖేడ్: జూకల్‌లోని ప్రభుత్వ ఆదర్శ డిగ్రీకళాశాలలో గురువారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో లియోక్లబ్‌పై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. క్లబ్ చేపట్టాల్సిన సామాజిక సేవాకార్యక్రమాలను గురించి లయన్స్‌క్లబ్ బాధ్యులు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో లయన్స్‌క్లబ్ బాధ్యులు రాజ్‌కుమార్, లియోక్లబ్ రీజియన్ చైర్‌పర్సన్ దిగంబర్ రావు, జోన్‌చైర్మన్ మన్మథకిషోర్, సలహాదారు వెంకట్ రావు, కార్యదర్శి సాయికుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పోశెట్టి, హరి, హావప్ప పాల్గొన్నారు.

ఆర్టీసీ అద్దెబస్సుకు 10శాతం రాయితీ



రాజీవ్‌చౌక్‌లో పర్యవేక్షిస్తున్న డీఎం తదితరులు

నారాయణఖేడ్: శుభకార్యాలు, విహారయాత్రలకు ఆర్టీసీ బస్సులు అద్దెకు తీసుకుంటే 10శాతం రాయితీ కల్పిస్తున్నట్లు ఆర్టీసీ డీఎం మల్లేశయ్య తెలిపారు. ఖేడ్ రాజీవ్‌చౌక్‌లో గురువారం ఆర్టీసీ పరిరక్షణ కమిటీతో కలిసి బస్సుల రాకపోకలు, ప్రయాణికుల రద్దీని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీసం 40మంది ఉంటే ఎక్కడి నుంచి ఎక్కడికైనా బస్సులను అద్దెకు ఇస్తామన్నారు. బుకింగ్ కౌంటర్ 24గంటలూ పనిచేస్తుందన్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఏడుపాయలకు, బోడ్మట్‌పల్లిల నుంచి ఆరు బస్సుల చొప్పున, పెద్దశంకరంపేట నుంచి కొప్పోలుకు మూడు ప్రత్యేక బస్సులను ఈ నెల 16 నుంచి 22వ వరకు నడుపుతామన్నారు. అద్దెబస్సులకోసం 9441071134, 9182969302, 9949939489 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజరు ప్రవీణ్‌కుమార్, మార్కెటింగ్ సెల్ మేనేజరు పాండు, చందులాల్, బోర్గి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్ను కట్టకపోతే కరెంటు, నీళ్లు కట్



కరెంట్ సరఫరాను తొలగిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది

జిన్నారం(పటాన్‌చెరు): ఇంటి పన్ను కట్టకపోతే కరెంటు, నీళ్లు కట్ చేస్తామని గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు తీర్మానం చేశారు. లక్ష్మీపతిగూడెంలో గురువారం గ్రామ పంచాయతీ సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటి పన్ను కట్టకపోతే కరెంట్, నీటి సరఫరా బంద్ చేయాలని చేసిన తీర్మానంలో కొందరు వార్డు సభ్యులు వ్యతిరేకించారు. ఓ ఇంటి యజమాని ఇంటి పన్ను కట్టలేదని గ్రామ పంచాయతీ సిబ్బంది కరెంటును కట్ చేశారు. దీంతో గ్రామస్థులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై సర్పంచ్ లావణ్యను వివరణ కోరగా సమావేశంలో కేవలం చర్చమాత్రమే జరిగిందని, కొంతమంది వార్డు సభ్యులు వ్యతిరేకించడంతో దీన్ని పక్కన పెట్టామన్నారు. కొంత మంది కావాలనే ఇలాంటి తప్పుడు చర్యలకు పాల్పడుతున్నారన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు నరేందర్ రెడ్డి



మాట్లాడుతున్న నరేందర్ రెడ్డి

కొండాపూర్(సంగారెడ్డి): ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టడంతో పాటు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం గిర్మాపూర్‌లో పార్టీ అధ్యక్షుడు ఆకుల సాయి కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పోలింగ్ బూత్‌లా, శక్తికేంద్రాల పనితీరుని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి హనుమంత్ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లయ్య, ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, జిల్లా సీనియర్ నాయకులు వేమారెడ్డి, రవీందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు సందీప్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, వీర ప్రతాప్ రావు, నెహ్రూనాయక్, మండల కార్యదర్శి గుండు రమేష్, కోశాధికారి కిరణ్ కుమార్, యువమోర్చా అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు శ్రీనివాస్, అధ్యక్షుడు నరేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

జీవ నియంత్రణ పద్ధతితో అధిక దిగుబడులు

వ్యవసాయ శాఖ ఏడీఏ అరుణ



క్షేత్రప్రదర్శనలో పాల్గొన్న వ్యవసాయ శాఖ అధికారులు

జోగిపేట(అందోల్): జీవ నియంత్రణ పద్ధతుల వలన వ్యవసాయంలో ఖర్చును తగ్గించుకుని, అధిక దిగుబడులను సాధించొచ్చని జోగిపేట డివిజన్ ఏడీఏ అరుణ అన్నారు. గురువారం కొడేకల్ గ్రామానికి చెందిన భూంరెడ్డి అనే రైతు పొలంలో శెనగపంటలో పురుగులు, తెగుళ్ల రోగ నిరోధక శక్తిని పెంచుకునే జీవ నియంత్రణ పద్ధతిని క్షేత్ర ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం పలు చోట్ల జీవ నియంత్రణ శాలలను ప్రారంభించిందని, వీటి ద్వారా ట్రైకో డేర్మా విరిడి, సుడో మోనాస్‌ను తయారు చేసి రైతులకు అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో విజయరత్న, ఏఈవో శ్రీనివాస్, రైతులు గోపాల్‌రెడ్డి, మోహన్ రెడ్డి, నర్సింహగౌడ్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేయాలి



మాట్లాడుతున్న విజయపాల్‌రెడ్డి

కల్హేర్(నారాయణఖేడ్): కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఇంటింటా ప్రచారం చేయాలని మాజీ ఎమ్మెల్యే ఎం.విజయపాల్‌రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని మాసాన్‌పల్లిలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జహిరాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి మహేష్‌గౌడ్, నారాయణఖేడ్ కన్వీనర్ రజనీకాంత్, కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి, నాయకులు సంగమేశ్వర్‌రావు, నాగిరెడ్డి, బేతయ్య, రాజుగౌడ్, అల్లపూరం రాజు పాల్గొన్నారు.